# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 18 మే , 2026 | పేజీలు : 04




4

విద్యావారోత్సవాలు ముగింపు



జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

# విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : భవిష్యత్తుకు బలమైన పునాది విద్య అని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా విజయోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. మొదటి స్థానంలో నిలిచిన 13 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. కేజీబివి, మోడల్ స్కూల్‌లకు చెందిన 5 మంది విద్యార్థులు, స్పోర్ట్స్ స్కూల్ నుండి 4 మంది, జూనియర్ కళాశాలల నుంచి ముగ్గురు విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఇష్టంతో, కష్టపడి చదవాలని చెప్పారు. పదవ తరగతితో చదువును ఆపకుండా ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించాలని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదివితేనే నేటి పోటీ ప్రపంచంలో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. గ్రాడ్యుయేషన్ విద్యతో జీవితంలో గొప్ప మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి దస్రునాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.



# కూచిపూడి నృత్యంలో జాతీయ స్థాయిలో రాణిస్తున్న చిన్నారి

ప్రజాపక్షం/అర్వపల్లి :

జాతీయస్థాయిలో కూచిపూడి నృత్యంలో రాణిస్తున్న చిన్నారిని పలువురు అభినందిస్తున్నారు. బాలికలు చదువులోనే కాకుండా కళల్లోనూ చక్కని ప్రతిభ కనబరుస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బింగి అనిల్ రమాదేవి దంపతుల కుమార్తె బింగి షష్టిక చిరుప్రాయంలోనే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ వేదికలపై అత్యుత్తమ కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటుంది. హైదరాబాద్‌లోని నృత్య గురువు డాక్టర్ మధుమతి వద్ద శిక్షణ పొందుతూ ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని కాశీ విశ్వనాథ్ ఆలయం, అయోధ్య రామ మందిరంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేసి అందరిని అలరించింది. దీంతో తల్లిదండ్రులతోపాటు పలువురు గ్రామస్తులు చిన్నారిని అభినందిస్తున్నారు.

# ప్రజల సౌకర్యార్థం సిమెంట్ బల్లాలు



2



## అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ
# ప్రజల్లో చైతన్యం కల్పిద్దాం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాల సాధనపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే స్మృతి బస్సు యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం తెలిపారు. సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరవీరుల స్మృతి బస్సు యాత్ర ఆదివారం నల్లగొండకు

తరువాయి 2లో

# ప్రజల సౌకర్యార్థం సిమెంట్ బల్లాలు

ప్రజాపక్షం/నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రామాపురం 7వ వార్డులో ప్రజల సౌకర్యార్థంగా వార్డు కౌన్సిలర్ వాస జ్యోతి శేఖర్, మలిగిరెడ్డి సైదిరెడ్డి ట్రస్ట్, జంగిలి ట్రస్ట్ వీరయ్య వారి కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థంగా ఆదివారం సిమెంట్ బల్లాలను ఏర్పాటు చేశారు. వార్డులోని రామాలయం, బస్తీ దవాఖాన, ప్రధాన కూడళ్లలో రూ.51వేలు వెచ్చించి 18 సిమెంట్ బల్లాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఉపయోగపడే విధంగా బల్లాలను ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజల్లో చైతన్యం కల్పిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుంది. యువత, విద్యార్థులు, ప్రజాసంఘాల ప్రతినిధులు బస్సు యాత్రకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ బస్సు యాత్రను చేపట్టినట్లు తెలిపారు. మే 16 నుంచి మే 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా యాత్ర కొనసాగుతుందని చెప్పారు. జిల్లాల వారీగా వివిధ కార్యక్రమాలు, సమావేశాలు, నివాళి సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈబస్సు యాత్ర ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆడబిడ్డల వేదిక రాష్ట్ర కన్వీనర్ వెలుగు వనిత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె లింగన్న, సారధి బుల్లెట్ వెంకన్న, తిలకమళ్ళ లింగయ్య, మల్లోజు శ్రీనివాస చారి ,వరుకుప్పల కాలాస్త్రీ, బట్ట లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ బదిలీపై హర్షం



ప్రజాపక్షం/మర్రిగూడ: మండల ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డిని బదిలీ చేసినందుకు మండలంలోని పలువురు ఎస్ఐ బాధితులు ఆదివారం చౌరస్తా వద్ద జిల్లా ఎస్పి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.అనంతరం బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ వ్యవహార శైలి కారణంగా సాధారణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. ప్రజల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజలకు న్యాయం జరిగే విధంగా పోలీసు వ్యవస్థ పని చేయాలని కోరారు. కార్యక్రమంలో చిలువేరు విష్ణు, అచ్చిని సైదులు, కేవీ గౌడు, మాధగోని మహేష్, అచ్చిని బాలరాజు, పంతంగి సాయి, నడిమింటి శ్రీను, వరిగ రమేష్, అంబల్ల వెంకటేష్, చిర్రగోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణయాన్ని స్వాగతించిన తెలుగు భాషా పరిరక్షణ సమితి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : దేశవ్యాప్తంగా సీబీఎస్ఈ పాఠశాలల్లో 9,10వ తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానంపై తీసుకున్న నిర్ణయంపై తెలుగు భాషా పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పున్నమి అంజయ్య ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ మాతృభాష తెలుగులో చదివే అవకాశం కలిగిందని ఆయన అన్నారు. మాతృభాషలో బోధన అనేది రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని గుర్తు చేశారు. సమాజంలో భాషను అందరికీ అందుబాటులో ఉంచడం రాజ్యాంగపరంగా ముఖ్యమైన అంశమని, పిల్లలకు అర్థమయ్యే భాషలో విద్యను అందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# ఎన్‌జిలో ముగిసిన విద్యా వారోత్సవాలు




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: నాగార్జున ప్రభుత్వ కళాశాలలో గత వారం రోజులుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా ముగిశాయి. ముగింపు ఉత్సవాల్లో భాగంగా క్రీడాకారులకు సన్మానం పలు సాంస్కృతిక కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించారు. కళాశాల తరపున రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థి క్రీడాకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంపొందించినందుకు గాను వారికి వేదికపై ముఖ్య అతిథుల చేతుల మీదుగా పతకాలు ప్రశంసా పత్రాలు జ్ఞాపికలను అందజేసి గౌరవించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ, జానపద నృత్యాలు, దేశ భక్తి గీతాల ఆలాపన సభలో ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ "ఎడ్యుకేషన్ వీక్" ద్వారా సాధించిన ఫలితాలను వివరించారు. అనంతరం వారం రోజుల కార్యక్రమాల సమగ్ర నివేదికను డిప్యూటీ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు సమర్పించారు.ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి.మునిస్వామి, అధ్యాపకులు డాక్టర్‌వెల్లండి శ్రీధర్,డాక్టర్ ఆదె మల్లేశం,డాక్టర్‌అనిల్ బొజ్జ, ఎన్.కోటయ్య, శిరీష, వెంకటేశం, భాస్కర్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న లెంకలపల్లి క్రికెట్ టీం



ప్రజాపక్షం/మర్రిగూడ: మండలములోని లంకలపల్లి గ్రామానికి చెందిన క్రికెట్ టీం సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల లెంకలపల్లి గ్రామంలో ఈయల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ గవర్నమెంట్‌లో లెంకలపల్లి క్రికెట్ టీం రన్నర్ రఫ్‌గా నిలిచి ద్వితీయ బహుమతి, 25.116, రూపాయలు ప్రైజ్ మనీని గెలుచుకుంది. గెలుచుకున్న అప్రైజర్ మనీ ని అదే గ్రామంలో గ్రామపంచాయతీ వర్కర్‌గా పనిచేస్తున్న గుండె పూరి నరసింహ భార్య లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుందన్న సభ్యులు టోర్నమెంటు ఆర్గనైజర్లు ఆదివారం ఈఎల్ వి ఫౌండేషన్ మండల ఇన్చార్జ్ అయితగోని నరసింహ ఆధ్వర్యంలో బాధితురాలికి అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజర్స్ చాపల శ్రీకాంత్, పగిలి అశోక్, పాక కిరణ్, మానుపాటి సతీష్ కొలుగూరి వెంకటేష్, అయితగోని బిక్షం, తిప్పర్తి శ్రీరాములు, రేణి కుంట్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/త్రిపురారం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997–98 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సుమారు 28 ఏళ్ల తర్వాత స్నేహితులందరూ ఒకచోట చేరి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగి తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం అందరు కలిసి సహపంక్తి భోజనాలు చేసి, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పిన గురువులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ గురువు కాలం సుబ్బారెడ్డి ఒక లక్ష రూపాయలు స్కూల్ అభివృద్ధి కొరకు సహాయం చేశారు. శాశ్వత నిధిని ఏర్పాటు చేసి ఖర్చు పెట్టుకోమన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి గురువులు భూపాల్ రెడ్డి, ఖాజా మహిమద్దీన్, నర్సిరెడ్డి, పూర్వ విద్యార్థులు ఉగ్గిడి ఆంజనేయులు, చింతకుంట శంకర్, మేడారు ప్రదీప్, సతీష్, నాగ లీల, సైదులు, సరిత, శివరామ కృష్ణ, భిక్షావతి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జీఓ–679 విడుదలపై ఉద్యమకారుల సంబరాలు

ప్రజాపక్షం/నందికొండ: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం.679పై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం నందికొండ హిల్కాలనీ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యమకారులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాయితి జానకి రెడ్డి మాట్లాడుతూ, ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వ చర్య అభినందనీయమన్నారు. జీఓ నెం.679 ద్వారా ప్రభుత్వం ముందడుగు వేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హీరే కార్ రమేష్ జి.చంద్రమౌళి, ఆదాను విక్రం, కాటు కృష్ణ, నిర్మల జానీ, మద్దాల భాను, గులాబీ పాల్గొన్నారు.

# హాలియాలో ఉచిత కిడ్నీ వైద్య శిబిరం



ప్రజాపక్షం/హాలియా: పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్‌లో నల్లగొండ రివర్ హాస్పిటల్, స్థానిక ఆదిత్య కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కిడ్నీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ నులక రవీందర్ రెడ్డి, డాక్టర్ సమత తూఫాన్ ల ఆధ్వర్యంలో సుమారు 100 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా క్రియాటిన్, షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. కిడ్నీ సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తిస్తే ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు చెన్ను వీరారెడ్డి, చెన్ను నర్సిరెడ్డి, రిక్కల ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి వివేక్

ప్రజాపక్షం/వేములపల్లి: మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ తమ్ముడు మరదలు బొప్పని రవి దివ్యవాణిలను చేర్వదించడానికి రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం ఉమ్మడి వేములపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారిక అత్యవసర కార్యక్రమాల దృష్ట్యా వివాహానికి రాలేకపోయానని అందుకే వీలు చూసుకుని వారిని ఆశీర్వదించడానికి వచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం,మిర్యాలగూడ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్లగిరి కాంతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సామరాజు, అంబేద్కర్ వాదులు డాక్టర్ జాడి రాజు, ఏకుల రామారావు, మాల మహానాడు జిల్లా నాయకులు ఏకుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన విద్యావారోత్సవాలు



ప్రజాపక్షం/మిర్యాలగూడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు ఆదివారం స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాల నుంచి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడల్లో ఎన్నికైన విద్యార్థులను, కళాశాల అభివృద్ధికి తోడ్పడిన దాతలను సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ మలిగిరెడ్డి భీమార్జున్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని, ఏకాగ్రత, సహకార భావం పెరిగి చదువులో కూడా మెరుగైన ఫలితాలను సాధిస్తారని తెలిపారు. కళాశాల అభివృద్ధికి సహకారాలు అందించిన సిబ్బంది వెంకటరమణ, శేఖర్‌రెడ్డి, రవీందర్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాపక్షం/నాంపల్లి : ఈ నెల 22న నిర్వహించనున్న తెలంగాణ ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రజాపక్షం పత్రికతో మాట్లాడుతూ, మానవ పరిణామ క్రమంలో శ్రమ నుంచే పాట పుట్టిందని అన్నారు. మనిషి చేతికి పనిముట్లు దొరికిన క్షణమే అతని గొంతులోంచి పోరాట రాగం వినిపించిందని పేర్కొన్నారు. మే 22న జరిగే మహాసభలకు ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా పాల్గొననున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న మండలాల నుంచి అన్ని రంగాల కళాకారులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని జగన్ కోరారు.

# పాపిరెడ్డిని పరామర్శించిన చామల, వేముల

ప్రజాపక్షం/నకిరేకల్ : పట్టణానికి చెందిన ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి సతీమణి కందాల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం వారి చిత్రపటానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూక కిరణ్‌కుమార్, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న చౌగోని శ్రీనివాస్, గాజుల సుకన్య శ్రీనివాస్, రాచకొండ సునీల్, శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమదారుల్లో గ్యాస్ అమ్మకాలు నిలిపివేయాలి

**ప్రజాపక్షం/వేములపల్లి :** మండలంలోని జయ శ్రీగ్యాస్ ఏజెన్సీ వంట గ్యాస్‌ను అక్రమదారులు అమ్ముకొని ప్రజలను మోసం చేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు.ఆదివారం జైశ్రీ గ్యాస్ ఏజెన్సీ దగ్గర గ్యాస్ వినియోగదారులతో కలిసి ధర్నా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక లోడుకు 270 గ్యాస్ కుండలు ప్రభుత్వం సప్లై చేస్తుండగా కేవలం 150 కుండలు మాత్రమే గోడౌంలో లెక్క చూపించి మిగతా 100 నుంచి 150 గ్యాస్ కుండలను అక్రమ మార్గంలో 2800 నుంచి 3000 రూపాయలకు బ్లాక్‌లో అమ్ముకోవడం చట్ట విరుద్ధమని వెంటనే ప్రభుత్వ ధరకు ప్రజలకు అందివ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల సైదులు,సిపిఐ సీనియర్ నాయకులు ప్రణీత్ రెడ్డి,నియోగదారులు సత్తయ్య,యాదగిరి,ప్రసాద్, వర్రప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా విద్యావారోత్సవాల ముగింపు

**ప్రజాపక్షం/చింతలపాలెం :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధికంగా మార్కులు పొందిన డి.శ్రావ్య (525), వేదమల్లిక (521), ముబీనా (514), మానస (507) విద్యార్థులను, మండలంలో అత్యధిక శాతం ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ పొందిన వి. శ్రీనివాసచారి, ఎస్‌జిటి ఎంపిపిఎస్ ఎస్‌సి కాలనీ దొండపాడులను, వంద శాతం ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ సాధించిన ఎంపిపి ఎస్ కొత్తగూడెం విద్యార్థి నరేష్‌లను ఎంఈఓ ఎన్. శ్రీనివాస్ సన్మానించారు. గ్రామ పెద్దలు సొందిమియా, మక్బుల్‌లు పాల్గొని విద్యార్థులను సన్మానించి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తండ్రి ఆశయం మేరకే రాజకీయాల్లోకి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ (మఠంపల్లి) :** తన తండ్రి ఆశయం మేరకే రాజకీయ రంగప్రవేశం చేసి ప్రజల సమస్యలను పరిష్కారం చేయడమే ధ్యేయంగా అధికారంలో ఉన్నా లేకున్నా ప్రతిరోజు కృషి చేయడం జరుగుతుందని హుజూర్‌నగర్ మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎన్ఆర్ఐ విభాగం కన్వీనర్ శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. ఆదివారం మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో శానంపూడి సైదిరెడ్డి తండ్రి, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ శానంపూడి అంకిరెడ్డి 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తన తండ్రి చేసిన సేవలు మరువలేనివన్నారు. వారి అడుగుజాడల్లోనే తనవంతుగా అధికారంలో ఉన్నా లేకున్నా గ్రామాభివృద్ధికి సేవ చేస్తానన్నారు. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మాజీ జడ్పిటిసి చంద్రకళ సైదిరెడ్డి, మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, మఠంపల్లి బిజెపి పార్టీ అధ్యక్షులు వెంకటశివ, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## సంఘ అభివృద్ధికి పారదర్శకంగా పనిచేస్తా

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి పారదర్శకంగా పనిచేస్తానని, తనను పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రేషన్ డీలర్ ఉప్పలంచ కృష్ణ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో ఆయన అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యతే సంఘ బలమన్నారు. యువతకు ప్రోత్సాహం, పేద ఆర్యవైశ్య కుటుంబాలకు సహాయం అందిస్తానన్నారు. విద్యార్థులకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నమిలిపూరి నరేందర్, కోటగిరి శ్రీనివాస్, చంద్రశేఖర్, చంద రాజశేఖర్, కర్నాటి నర్సింహారావు, రంగయ్య, బిక్షం, శ్రీరంగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి విద్యాలయాలే దీప స్తంభాలు



**ప్రజాపక్షం/నల్గొండ టౌన్ :** క్రమశిక్షణ, దక్షత, బాధ్యతా భావంతో ప్రతి బోధనేతర సిబ్బంది, అధ్యాపకులు విశ్వవిద్యాలయ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని ఎంజియు ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పిలుపునిచ్చారు.ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో వారం రోజులు నిర్వహించిన విద్యా వారోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి.ఈముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఛాన్సలర్ ప్రొఫసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ హాజరై ప్రసంగిస్తూ విద్య ద్వారానే వ్యక్తి, కుటుంబం, సమాజం రూపాంతరం చెందుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల సాధారణ విద్యార్థికి కూడా నాణ్యమైన ఉన్నత విద్య అందే విధంగా సంస్థాగత ప్రణాళికలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విశ్వవిద్యాలయ దీర్ఘకాలిక ప్రణాళికను విడుదల చేసి సభికులకు వివరించారు. విశ్వవిద్యాలయం స్వల్ప, దీర్ఘకాల ఇన్స్టిట్యూషనల్ డెవలప్మెంట్ ప్లాన్ ద్వారా కొత్త కళాశాలలు, హాస్టళ్లు, అకాడమిక్ బ్లాకులు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, ఆరోగ్య కేంద్రాలు, లైబ్రరీ ఇంజినీరింగ్ విభాగ విస్తరణ వంటి పలు మౌలిక వసతుల అభివృద్ధి పనులను దశలవారీగా అమలు చేస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ హరీష్ కుమార్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎస్.ఏ బేగ్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ :** కళాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి చల్లం పాండురంగారావులు డిమాండ్ చేశారు. ఈనెల 25, 26 తేదీల్లో హైదరాబాద్ నారాయణగూడలో జరిగే ప్రజానాట్యమండలి రాష్ట్ర నాలుగవ మహాసభ గోడ పత్రికను ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించి వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక విధానాన్ని ప్రకటించి జిల్లా కేంద్రంలో మినీ రవీంద్రభారతి ఏర్పాటు చేసి వృద్ధ కళాకారులకు రూ.3వేలు పెన్షన్ రూ.6వేలకు పెంచాలన్నారు. అదేవిధంగా కళాకారులకు ఆర్టీసీ బస్సు, రైల్లలో సౌకర్యం కల్పించాలన్నారు. నియోజకవర్గానికి ఒక మినీ ఆడిటోరియం నిర్మించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివరించే అవకాశాన్ని కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జి.యాదగిరి, ప్రజానాట్యమండలి నాయకురాలు డి.శాంతి, రవి, కలకొండ శ్రీనివాస్, జ్యోతిలు పాల్గొన్నారు.

## చమురు ధరలను వెంటనే తగ్గించాలి



**ప్రజాపక్షం/చిట్యాల :** పెంచిన చమురు, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామంలో ఆదివారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల 8వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో ధనికులు ధనికులుగా, పేదలు మరింత పేదలుగా మారిపోతున్నారని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల వ్యవసాయ కార్మికుల యొక్క జీవితాలు అంధకారంలోకి నెట్టబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకంగా ఉపయోగపడే ఉపాధి హామీ పనిని విబి రామ్ జి పథకంగా మార్చి చట్టాన్ని నిర్వీర్యం చేశారని ఐలయ్య వాపోయారు. ఈ మహాసభకు కల్లూరు కుమారస్వామి అధ్యక్షత వహించగా నాయకులు కత్తుల లింగస్వామి, అవిశెట్టి శంకరయ్య, కందగట్ల గణేష్, అరూరి శ్రీనివాస్, మెట్టు పరమేష్, రెవడాక మల్లయ్య, గోపగోని వెంకన్న, ఎల్లయ్య, లీలావతి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## గ్రామీణ డాక్ సేవకులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గ్రామీణ డాక్ సేవకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ డాక్ సేవకులందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ తెలంగాణ సర్కిల్ కార్యదర్శి బండి జయరాజు, ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పల్లా దేవేందర్ రెడ్డిలు పిలుపునిచ్చారు.నల్లగొండ డివిజన్ 5వ ద్వైవార్షిక మహాసభ ఆదివారం స్థానిక పిఆర్‌టియుటిఎస్ భవన్‌లో ఘనంగా జరిగింది.ఈ మహాసభకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మార్చి కార్మికుల హక్కులను హరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామీణ డాక్ సేవకులకు రోజురోజుకు సమస్యలు పెరిగిపోతున్నాయని, చేసే శ్రమకు తగ్గ వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మహాసభలో లక్ష్మీనర్సయ్య, మహేందర్, మారయ్య, లక్ష్మణ్, శేఖర్, నిర్మల, సునీత,హనుమంత్, భాస్కర్, శ్రీను, సుందరమ్మ, దాస్రూ తదితరులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం నూతన అధ్యక్షులుగా మేడి అంజయ్య,ప్రధాన కార్యదర్శిగా లోకసాని దామోదర్ రెడ్డి, కోశాధికారిగా ఆరెకంటి యాదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ధరలతో సామాన్యులపై పెను భారం

**ప్రజాపక్షం/గుండాల :** పెంచిన పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్ ధరలతో సామాన్య ప్రజలపై పెను భారం పడుతుందని తక్షణమే పెంచిన పెట్రోల్ ధరలను తగ్గించాలని సిపిఐ గుండాల మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల కంటే ముందు మన దేశంలో ఎలాంటి పెట్రోల్, డిజిల్, కొరత లేదని ప్రచారంలో ఆర్భాటాలు చేసిన ప్రధాని మోడీ ఎన్నికలు ముగిసిన కొన్ని రోజులకే పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను పెంచి దేశంలోని ప్రజలందరిని మోసం చేయడమేనని ఎద్దేవా చేశారు. దేశాన్ని అంధకారంలోకి నెడుతున్న మోడీ తక్షణమే ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం...

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ :** విద్యార్థులకు ఏకాగ్రత, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ఎంఈవో ధర్మానాయక్ అన్నారు. విద్యాశాఖ ఎడ్యుకేషన్ వీక్‌లో భాగంగా ఆదివారం జడ్పీహైస్కూల్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదల నిరంతర సాధన ఉంటే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించగలడని అన్నారు. విద్య విలువైన సంపద అని, ప్రతి విద్యార్థి కష్టపడి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మా, కృష్ణవేణి, యూనస్, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా విజయోత్సవం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యావారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యా విజయోత్సవాన్ని ఆదివారం నేరేడుచర్ల పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 2026 10వ తరగతి చదివి ఫలితాలలో మండల ప్రథమ, ఆయా పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను శాల్వాలతో సత్కరించి, మెమోంటోలను అందజేసి, దాతలు అందించిన నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, ఎంపిడిఓ శ్యాం సుందర్ రెడ్డి, ఎంఈఓ బాలు, కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యులు అలక శ్రవణ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పుట్లూరి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## పనిచేసే వారికి పట్టం కట్టాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్యులు పనిచేసే వారికి పట్టం కట్టాలని రాచకొండ శ్రీనివాస్ కోరారు. ఆదివారం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికలకు ఆయన నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వ్యాపార వర్గాలు తనకు మద్దతు ఇవ్వాలన్నారు. ఆర్యవైశ్యులకు ఏ సమస్య ఉన్నా తాను అండగా ఉంటానని చెప్పారు. కులంలోని పేదింటి ఆడబిడ్డల వివాహానికి దాతల సహకారంతో పుస్తె మెట్టెలు అందజేస్తానని తెలిపారు. కర్మకాండ భవనానికి స్థల సేకరణ చేసి నిర్మాణం చేయడానికి తనవంతు కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూలకంటి నాగరాజు, శ్రీరంగం రాము, తెరటపల్లి సతీష్, పాలవరపు నర్సిహ పాల్గొన్నారు.

## ధరల పెంపుతో సామాన్యులపై పెను భారం



**ప్రజాపక్షం/మేళ్ళచెరువు :** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో సామాన్యులపై పెను భారం పడుతుందని సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలపై సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరల పెంపుతో సామాన్యులపై అధిక భారం పడుతుందన్నారు. ఈ ధరలను తక్షణమే ఉపసంహరించకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు సైదులు, జువ్వనబోయిన అచ్యుతరావు, డివైఎఫ్ఐ నాయకులు భావన అదినారాయణ, శ్రీను, జబ్బార్ పాల్గొన్నారు.

# వైభవంగా మైసమ్మ పండుగ ఉత్సవాలు



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండలంలోని ధర్మాపురం గ్రామంలో మైసమ్మ పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు హాజరై మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ తూముల భుజంగరావు, సుంకరి సుజాత, భవాని మాత ఫౌండేషన్ సభ్యులు తాడూరి లింగయ్య, చెవుగాని సతీష్, కుంభం శ్రీను, పందిరి సైదిరెడ్డి, తాడూరి నవీన్, చెవుగాని అంజయ్య పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి మండలం ధర్మారెడ్డి పల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాజన్న శివ రాజు కుటుంబానికి ఆదివారం ఆగ్రామ సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఉప సర్పంచ్ కొమిరె కిరణ్, మాజీ ఉప సర్పంచ్ సుర్వి కాటం రాజు గౌడ్, సామ జంగా రెడ్డి, కాటేపల్లి బచయ్య గౌడ్, కళ్లెం జంగా రెడ్డి, కొమిరె యాదయ్య, ఎడ్ల సహదేవ్, అమనగంటి రమేష్, గుడుగుంట్ల మధు ఆయన వెంట ఉన్నారు.

# కళ్యాణ మంటపానికి విరాళం



ప్రజాపక్షం/నడిగూడెం : మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయ కళ్యాణ మండప నిర్మాణానికి వందనపు సత్యనారాయణ కళావతి జ్ఞాపకార్థం వారి కుమారులు వందనపు రవి లలిత, చంద్రశేఖర్ క్రాంతి దంపతులు రూ.50,116లు విరాళంగా అందజేశారని దేవాలయ కమిటి అధ్యక్షులు బవిరిశెట్టి వెంకటరత్నం తెలిపారు. దేవాలయ అభివృద్ధికి దాతలు సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ వెంకటసత్యనారాయణ, వందనపు సూర్యప్రకాష్ రావు, చెన్నూరి వెంకటేశ్వర్లు, వందనపు దయాకర్, దివ్య శ్రీనివాస రావు, బుస్సా మహేష్, ఎస్ఎన్ మూర్తి, గజ్జి అప్పారావు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : పట్టణ ఆర్యవైశ్యులందరికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ బెలిదె శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన పట్టణ ఆర్యవైశ్య ఎన్నికల సందర్భంగా ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. వారికి అందాల్సిన ఫండ్స్ సక్రమంగా అందేవిధంగా చర్యలు తీసుకుంటానన్నారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్న పేద ఆర్య వైశ్య కుటుంబాల కోసం ప్రత్యేకంగా కర్మకాండ ప్రాజెక్టును అమలు చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. పట్టణ ఆర్యవైశ్య సభ్యులందరూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల సత్యనారాయణ, నూనె సత్యనారాయణ, కందిబండ చంద్రశేఖర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, సోమ ప్రవీణ్, సుమన్ వెంకన్న, చల్ల సత్యనారాయణ, ఉప్పల శ్రావణ్, గుండ శరత్ కుమార్, బొల్లం సురేష్, బెలిదె వెంకటేశ్వర్లు, బెలిదె అంజయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ప్రజాపక్షం/కోదాడ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయుడు గుగులోతు మోతిలాల్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎర్రవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రవరం, కొత్తూరు ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో సంయుక్తంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు విద్యార్థులకు రాగి జావా, వారానికి 3 కోడిగుడ్లతోపాటు పౌష్టికాహారం, త్రాగడానికి మినరల్ ప్యూరిఫైడ్ వాటర్ పాఠశాలలో అందించబడుతుందన్నారు. సంవత్సరానికి 2 జతల ఉచిత యూనిఫాం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్‌బుక్స్‌లు, విశాలమైన తరగతి గదులు, ప్రతి తరగతిలో విద్యార్థులకు సరిపడ డ్యూయల్ డెస్క్ బెంచీలు, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట పాటలతో మంచి విద్య అందిస్తున్నామన్నారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో విద్యాభోదన చేస్తూ, ప్రతి విద్యార్థికి అందుబాటులో లైబ్రరీ పుస్తకాలు ఉన్నాయన్నారు. ప్రతి తరగతి విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌లో నాణ్యమైన



విద్య అమలులో ఉందన్నారు. ప్రతినెల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా చికిత్స కోసం జిల్లా ఆరోగ్య శాఖ వారితో చికిత్స చేయించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల పేరెంట్ టీచర్ల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రతిభ, ప్రగతిపై చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల భవానీ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు మధు, శ్రీహరి, ఉపాధ్యాయులు వీరాచారి, జోజిరెడ్డి, రవి, నర్సయ్య, అనిత, రామానాయక్, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలు ముగింపు

రిపోర్టర్లకు సన్మానం



ప్రజాపక్షం/రామన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు సమాజంలో బాధ్యతాయుత పాత్ర పోషిస్తున్న పాత్రికేయులను కళాశాల యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ గత వారం రోజులుగా విద్యా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ రంగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి కళాశాలకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. కళాశాలలో జరిగే కార్యక్రమాలను వార్తల ద్వారా సమాజానికి చేరవేస్తూ కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న పత్రికావిలేకరుల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికం ఎడిటర్ కొండ మల్లేశం గౌడ్, నవతెలంగాణ రిపోర్టర్ బూరుగు వెంకటేశం, తెలంగాణ గళం రిపోర్టర్ కె.వి.సుధాకర్ రాజు, తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్, మన ప్రగతి రిపోర్టర్ కైరంకొండ సంతోష్, కుమార్లను కళాశాల అధ్యాపకులు శాలువాలు కప్పి, షీల్డుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, సభ్యులు డాక్టర్ రత్న మంజుల, రాధిక, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వర రావు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.చిన్నబాబు, పరిపాలనాధికారి జి.కరుణాకర్, అధ్యాపకులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్.వెంకట్ గౌడ్, డాక్టర్ డి.కిషన్, డాక్టర్ పి.బ్రహ్మం, డాక్టర్ ఎం.రవీందర్ రావు, డాక్టర్ రాచమల్ల శ్రీను, టి.శ్రీనివాస్, జె.నరేశ్, రవి, కార్యాలయ సిబ్బంది శ్రీదేవి, నాగరాజు, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/రామన్నపేట : రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు బోగారం గ్రామంలో గంపల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. యూత్ అధ్యక్షునిగా చిరబోయిన నవీన్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోగు సురేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా గుంతకండ్ల నవీన్ రెడ్డి బొడ్డేపల్లి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా జెల్ల సుధీర్ కుమార్, కనుకు మల్లేష్, అంతటి శివ, మేడి సాయిబాబా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నేరటి మనీ యాదవ్, కార్యదర్శులుగా కందగట్ల భాస్కర్, నాయని మల్లేష్, మేడి మచ్చగిరి, కోశాధికారిగా రాపోల్ అశోక్, కార్యవర్గ సభ్యులుగా కదారి గణేష్, సాయి, గోగు వంశీ, గుంత కండ్ల గణేష్ రెడ్డి కమిటీని వేశారు. ఈ కార్యక్రమంలో బోగారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మధ్యపురి ఐలయ్య, గోగు సత్తయ్య, గోగు హరిప్రసాద్, యూత్



మండల్ నాయకులు కందగట్ల రాహుల్ కుమార్, గుంతకండ్ల గోవర్ధన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంపల జీవన్ రెడ్డి, గంపల గోపాల్ రెడ్డి, జెల్ల దత్తాద్రి, కందగట్ల ఆదినారాయణ, గోగు కిష్టయ్య, వనం కిష్టయ్య, బొడిపల్లి లింగయ్య, ఎన్ఎస్ యుఐ గ్రామ శాఖ అధ్యక్షుడు కనుక రాము, గుర్రం లక్ష్మ ణ్, మేడి నరసింహ, నేరటి మల్లేష్, ఆమనగంటి ధనుంజయ, బోడ పరుశురాం, బొడ్డుపల్లి హరి ప్రసాద్, భోగ బన్నీ, మెట్టు నాని, బొడ్డుపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి నా లక్ష్యం



ప్రజాపక్షం/మునగాల : గ్రామాభివృద్ధి నా లక్ష్యమని గ్రామ సర్పంచ్ చల్ల గురవయ్య అన్నారు. ఆదివారం మండలంలోని బరాకత్‌గూడెం గ్రామంలో ఫ్లైఓవర్ నుండి రాయినిగూడెం వయా పోలేనిగూడెం వెళ్లే దారి ఇరుకుగా ఇబ్బందికరంగా ఉండటంతో గ్రామ ప్రజల ఇబ్బందులు చూడలేక గ్రామ సర్పంచ్ చల్ల గురవయ్య ఆయన సొంత ఖర్చులతో ముత్యాలమ్మ కట్టను బాగు చేయించి ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై భారీ వాహనాలను ఊళ్ళో నుండి వెళ్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. పదవి లేనప్పుడు కూడా సుమారు 500 ట్రిప్పుల మట్టి గ్రామంలోని పొలాలలోకి వెళ్లే డొంకలకి సొంత ఖర్చులతో మట్టి తోలించానని గుర్తు చేశారు. ప్రజల అవసరాల నిమిత్తం ప్రస్తుతం తాత్కాలిక రోడ్డు వేయించడం ఆనందంగా ఉందన్నారు. నిస్వార్థంగా పనిచేయడం ద్వారానే గ్రామ ప్రజలు తనను గెలిపించారని, వారి రుణం తీర్చుకోవటానికి రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కుమ్మరి వెంకన్న పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుల్లలో నిర్లక్ష్యం



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదనీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఆరోపించారు. రెండు నెలలైనా అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఆత్మకూరు గ్రామంలో 130 మంది రైతులు మార్కెట్లో ధాన్యం పోస్తే ఇప్పటివరకు 30 మంది రైతుల ధాన్యము మాత్రమే కాంట వేశారని, కానీ వేరే గ్రామాల ధాన్యము, మిల్లర్ల నుంచి వచ్చే ధాన్యం మాత్రం ఆత్మకూరు మార్కెట్లో వేయడం జరుగుతుంది. ఆత్మకూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం మాత్రం కాంట వేయడం లేదన్నారు. దీనికి నిరసనగా మార్కెట్ యార్డ్‌కు తాళం వేయడం జరిగిందని, ఆత్మకూర్ మండల కేంద్రంలోని ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, కోరే బిక్షపతి, మోహన్ రెడ్డి, మాద శ్రీను, బండారు సత్యనారాయణ, లోడి వెంకటయ్య, నాతి రాజు గౌడ్, మజ్జిగ రాంబాబు, మాద రమేష్, యాస వెంకట్ రెడ్డి, పంజా ల సందీప్, పంజాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగపర్చుకోవాలి

ప్రజాపక్షం/అనంతగిరి : ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగపర్చుకోవాలని సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు, ఎస్వి విద్యాసంస్థల చైర్మన్ గద్దె రఘు అన్నారు. ఆదివారం మండలంలోని వాయిలసింగవరం గ్రామంలో వినూత్న న్యూరో సూపర్ స్పెషాలిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను గ్రామంలోని ప్రతి ఒక్కరికి అందేలా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పా టు చేసినట్లు వివరించారు. న్యూరోఫిజిషియన్ డాక్టర్ పి. హరికిరణ్ మాట్లాడుతూ ఈ శిబిరంలో మెదడు, వెన్నుముక్క, నరాలు, పక్షవాతం, ఫిట్స్, తలనొప్పి, తిమ్మిర్లు, మతిమరుపు వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేసి 130 మందికి మందులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లు సుబ్బారావు, నాగేంద్ర,దాములూరి మురళి, బుర్రా నాగమల్లేశ్వరరావు, మేళ్లచెర్వు, కనకయ్య పాల్గొన్నారు.